15-12-2022 Andra Jyothi paper clip

# సంతూర్ స్కాలర్ షిప్ కు ఎంపికైన డిగ్రీ విద్యార్థినీలు..



మన న్యూస్ ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆదర్శ మోడల్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు సంతూర్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు స్కాలర్ షిప్ ఇంచార్జ్ అధ్యాపకుడు బి,సంతోష్ అన్నారు. 2022-23 సంవత్సరానికి బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న నిర్మల,విన్యశ్రీ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంతూర్ సంస్థ వాళ్లు మూడేళ్లపాటు ప్రతినెల 2000 చొప్పున సంవత్సరానికి 24వేలు స్కాలర్ షిప్ ఇస్తారన్నారు. డబ్బులు నేరుగా తమ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. సంతూర్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తో పాటు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో అక్షరాస్యత క్రమంగా పెరుగుతున్న అబ్బాయిలతో పోల్చుకుంటే, అమ్మాయిలు ఇంకా వెంటబడి ఉన్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కొంతమంది అమ్మాయిలు సరిపడ ఆర్థిక వనరులు లభించక చదువుకు దూరమవుతున్నారని అన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలనే సంకల్పంతో ముందుకొచ్చిన సంతూర్ సంస్థకు అభినందించారు. సంతూర్ స్కాలర్ షిప్ కు సహకరించిన అధ్యాపకుడు సంతోష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

15-12-2022 Eenaadu paper clip

# ఉపకార వేతనాలకు ఎంపిక

**ఎల్లారెడ్డి పురపాలిక, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఆదర్శడిగ్రీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు నిర్మల, విన్యశ్రీ సంతూర్ ఉమెన్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 24 వేలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్ పత్రాలను అందజేశారు. ఇన్‌ఛార్జి సంతోష్, సిబ్బంది ఉన్నారు.



పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ

# ఉమెన్స్ స్కాలర్‌షిప్‌నకు మోడల్ విద్యార్థుల ఎంపిక



స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్‌కు ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల చెందిన సిఎచ్ నిర్మల (బీఎస్సీ ఎంపీసీ), విన్య శ్రీ (బీఎస్సీ ఎంపీసీ) ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం వారికి ఎంపికైనట్టు సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరానికి 24 వేల రూపాయలు మూడు సంవత్సరాల వరకు స్కాలర్‌షిప్ రానున్నట్టు తెలిపారు. మోడల్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడంతో సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో

Date: 15/12/2022, Edition: KAMAREDDY, Page: 1
Source : https://epaper.navatelangana.com/